RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక


సంపుటి - 01 సంచిక - 268 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్ బుధవారం 29 మే 2024

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

# జాతీయస్థాయిలో కీలకం కానున్న చంద్రబాబు..!



ఆంధ్ర ప్రగతి అమరావతి మే 28:

లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత చంద్రబాబు పాత్ర జాతీయ స్థాయిలో కీలకం కానుందా..? బీజేపీ హ్యాట్రిక్ ఆశలు నెరవేరాలంటే చంద్రబాబు మద్దతు అనివార్యమా..?అంటే అవుననే సమాధానం వస్తోంది.

జూన్ 4 అనంతరం చంద్రబాబు పాత్ర జాతీయ స్థాయిలో కీలకం కానున్నట్లు తెలుస్తోంది. ఈసారి ఎన్నికల్లో చార్ సౌ పార్ అనే నినాదంతో బీజేపీ ఎన్నికల కదనరంగంలోకి దూకినా ఆమేరకు సీట్లను సాధించలేదని తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి బీజేపీ 250 సీట్లలోపే పరిమితం అయ్యేలా ఉందన్న ప్రచారం జరుగుతోంది. దీంతో బీజేపీకి జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీల మద్దతు ఖచ్చితంగా అవసరం ఏర్పడుతుందనే విశ్లేషణలు వ్యక్తం అవుతున్నాయి.ఎలాగూ ఏపీ నుంచి కూటమికి 17 -20 ఎంపీ సీట్లు వస్తాయనే అంచనాలు ఉన్నాయి. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సీట్ల సంఖ్య అటు, ఇటుగా వస్తే టీడీపీ సపోర్ట్ బీజేపీని అధికార పీఠంపై కూర్చోబెడుతుందని కమలనాథులు కూడా విశ్వాసంతో ఉన్నారు. అందుకే కేంద్రంలో చంద్రబాబు పాత్ర కీలకం కానుందని జోరుగా చర్చ జరుగుతోంది. కేంద్ర కేబినెట్ లో టీడీపీకి ప్రాధాన్యత కూడా ఉంటుందన్న వాదనలు వినిపిస్తున్నాయి.ఇదే జరిగితే ఏపీలో అభివృద్ధి జెట్ స్పీడ్ తో పరుగులు పెడుతుందని కూటమి నేతలు కూడా ఖుషి, ఖుషీగా ఉన్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# ఏపీలో మరోసారి పెన్షన్ల టెన్షన్..

## పోలింగ్ ముగిసిన తొలగని సస్పెన్స్..!




ఆంధ్ర ప్రగతి అమరావతి మే 28:

ఏపీలో గత రెండు నెలలుగా సామాజిక పెన్షన్ల విషయంలో ప్రతీ నెలా ఒకటో వారం సస్పెన్స్ తప్పడం లేదు. ఈసీ ఆదశాలతో వాలంటీర్లను పెన్షన్ల పంపిణీ నుంచి పక్కనబెట్టాక ప్రభుత్వం నేరుగా ఆన్ లైన్ లో వేస్తే సరిపోయే దానికి, వివిధ కారణాలు చూపుతూ పెన్షనర్లను బ్యాంకుల చుట్టూ, సచివాలయాల చుట్టూ తిప్పుతుండటంతో ఈసారి కూడా ఏం జరగబోతోందో అన్న ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో జూన్ 1న ప్రభుత్వం చేసే పెన్షన్ల పంపిణీ కోసం వృద్ధులు, మహిళలు ఎదురుచూస్తున్నారు.

జూన్ 1న సామాజిక పెన్షన్ల పంపిణీ జరగాల్సి ఉండగా ఇప్పటివరకూ సీఎస్ కానీ సెర్ఫ్ సీఈవో కానీ ఎలాంటి ప్రకటనా చేయలేదు. గత నెలలో ఈసీ ఆదేశాలతో బ్యాంకు ఖాతాలు ఉన్న వారికి ఆన్ లైన్ లోనూ, లేని వారికి ఇళ్ల వద్ద సచివాలయ సిబ్బంది పంపిణీ చేసారు. ఈసారి కూడా అలాగే చేస్తారా లేక ఎన్నికలు ముగిశాయి కాబట్టి వాలంటీర్లకు అవకాశం కల్పిస్తారా అన్నది తేలాల్సి ఉంది. గత రెండు నెలల్లో ఎన్నికల కారణం చూపి వాలంటీర్లను ఈసీ పక్కనబెట్టింది. ఈసారి ఎన్నికలు ముగిశాయి కాబట్టి వాలంటీర్లతో పంపిణీకి ఈసీ అభ్యంతరాలు చెప్పకపోవచ్చు. మరోవైపు జూన్ 1న ఎట్టి పరిస్థితుల్లోనూ లబ్దిదారులకు ఇంటి వద్దే పెన్షన్ అందేలా చూడాలని విపక్ష నేత చంద్రబాబు అధికారులను కోరినట్లు టీడీపీ నేత దేవినేని ఉమ తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో జగన్ కు మేలు జరగాలనే కుట్రలో చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, సెర్ఫ్ సీఈఓ మురళీధర్ రెడ్డి పింఛన్ దారులను ఇబ్బంది పెట్టారని దేవినేని ఆరోపించారు. సచివాలయం, బ్యాంకుల చుట్టూ తిరగలేక ఎండవేడిమిలో పింఛన్ దారులు అల్లాడి పోయారన్నారు. వడదెబ్బతో మృత్యువాత పడ్డారన్నారు.ఎన్నికల్లో లబ్ధికోసం టీడీపీపై బురద చల్లేందుకు యత్నించారని, కానీ ఈసారి జూన్ 1 వస్తున్నా ఇప్పటికి పింఛన్ల పంపిణీపై ప్రభుత్వం నుండి ఒక్క స్టేట్ మెంట్ లేదని దేవినేని ఉమ ఆక్షేపించారు. ఎన్నికలు ముగిసాయి కాబట్టి ఇకనైనా సీఎస్ కుట్రలు ఆపాలన్నారు. బ్యాంకుల్లో వేసిన డబ్బులు ఎంతమంది తీసుకున్నారు, ఎంత మంది తీసుకోలేదు, అన్ని వివరాలను బయట పెట్టాలన్నారు. చాలా మంది పింఛన్ దారుల బ్యాంక్ అకౌంట్ లు పనిచేయక వేసిన డబ్బులు వెనక్కి వచ్చాయన్నారు. మరికొంతమంది పింఛన్ దారుల డబ్బులు కట్ అయ్యాయన్నారు.

# నెక్స్ట్ వికెట్ సిఎస్ జవహర్ రెడ్డేనా..?



**ఆంధ్ర ప్రగతి అమరావతి మే 28:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డిని బదిలీ చేస్తారా..? త్వరలోనే కేంద్ర ఎన్నికల కమిషన్ నుంచి కీలక ఆదేశాలు రాబోతున్నాయా..?అంటే తాజా పరిణామాలను బట్టి చూస్తే అక్షరాలా ఇదే జరిగేట్లు అనిపిస్తోంది. ఎందుకంటే.. సీఎస్‌గా నియమితులైంది మొదలుకుని ఇవాల్టి వరకూ జవహర్‌పై లేని ఆరోపణలు లేవు. మరీ ముఖ్యంగా సార్వత్రిక ఎన్నికల సమయంలో, ఆ తర్వాత ఈయన వ్యవహరించిన తీరుతో కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్లు ఒకింత ఆశ్చర్యపోయిన పరిస్థితి. దీనికి తోడు సీఎస్‌పై ప్రతిపక్షాల నుంచి లెక్కలేనన్ని ఫిర్యాదులు రావడంతో విసిగివేసారిపోయిన ఈసీ.. జవహర్‌ను పక్కనెట్టే అవకాశాలు, అది కూడా అతి త్వరలోనే అని తెలుస్తోంది.

సీఎస్ జవహర్ రెడ్డి ప్రభుత్వ అసైన్డ్ భూములు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారన్నది ప్రధాన ఆరోపణ. దీనిపై గత కొన్నిరోజులుగా పెద్ద ఎత్తున హడావుడి నడుస్తోంది. జనసేన నేత మూర్తి యాదవ్ ఈ వ్యవహారాన్ని వెలుగులోనికి తీసుకురావడంతో ఒక్కసారిగా ఏపీలో బర్నింగ్ టాపిక్ అయ్యింది. సీఎస్ తన కుమారుడు, బినామీల పేరిట 800 ఎకరాల భూములు కొన్నారని తాజాగా టీడీపీ చేస్తున్న ఆరోపణ. అందుకే.. ఇక సీఎస్ ఆగడాలకు కళ్లెం వేసి.. బదిలీ చేయించాలని టీడీపీ నేతలు రంగంలోకి దిగారు. సీఎస్‌ను వెంటనే బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు టీడీపీ లేఖ రాసింది.

**మిగతాది 2లో...**

# వైసిపి ఓటమి ఖాయం అని ఒప్పుకున్న సజ్జల..?



ఆంధ్ర ప్రగతి తాడేపల్లి మే 28:

వైసీపీ ఓటమి ఖాయమని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆ దిశగా మానసికంగా ప్రిపేర్ అవుతున్నట్టు ఉన్నారు. ఫలితాల విడుదలకు మరో కొద్ది రోజుల సమయమే ఉండటంతో ఇప్పుడు గెలుపుపై అతికి పోయి అభాసుపాలు కావొద్దని నిర్ణయించుకున్నట్టు ఉన్నారు.మునుపటిలా గెలుపు ధీమాను పక్కనపెట్టేసి తాజాగా మరోసారి టీడీపీ కోసం ఈసీ పని చేసిందని సజ్జల ఏడుపు మొదలు పెట్టడం చర్చనీయాంశం అవుతోంది.బీజేపీతో చంద్రబాబు పొత్తు తర్వాత బాబుకు ఈసీకి అనుకూలంగా వ్యవహరించిందని సజ్జల ఆరోపించారు. ఈవీఎం ధ్వంసం చేసిన వీడియో ఎలా బయటకు వచ్చిందని.. మిగతా చోట్ల ఈవీఎంలను ధ్వంసం చేస్తే అందుకు సంబంధించిన వీడియోలు ఎందుకు బయటకు రాలేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో అన్యాయం జరిగిందని అందుకే రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశామన్నారు. సజ్జల చేసిన ఈ వ్యాఖ్యలను చూస్తుంటే వైసీపీ గెలుపుపై ఆయనకు ధీమా సడలడంతో పాటు కూటమి గెలుపు ఖాయమని సంకేతాలు ఇచ్చినట్లుందన్న వాదనలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.అందుకే వైసీపీ ఓటమికి ముందస్తు కారణాలను సజ్జల ప్రిపేర్ చేసుకుంటున్నట్లు ఉందన్న విశ్లేషణలు వ్యక్తం అవుతున్నాయి. వైసీపీ ఓడితే టీడీపీకి ఈసీ సహకరం అందించడం వల్లే కూటమి గెలిచిందని%ొ%ఈ విషయాలను తాము ముందే చెప్పామని ప్రిపేర్డ్ గా మాట్లాడుతున్నట్టు ఉందని అంటున్నారు. గత కొద్ది రోజులుగా కనిపించకకుండా పోయిన సజ్జల%ొ% పోలింగ్ పై పోస్ట్ మార్టం నిర్వహించే తాజాగా ఈ వ్యాఖ్యలు చేశారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

# జగన్ లెక్క తప్పిందా..?

పులివెందుల లోనే దెబ్బ తగులుతోందా..?



2లో

# ఏపీలో వైసీపీ విజయం సాధ్యమేనా..?







# డంపింగ్ యార్డ్ వ్యర్థాలు నది జలాలలో కలవడంపై కలెక్టర్ దృష్టి

- నది జలాలు కలుసి తమవుతాయి అంటున్న అధికారులు. -నాలుగు ప్రాంతాల్లో అధికారులు తనిఖీలు.

-పర్యావరణానికి హాని అంటున్న అధికారులు. -కలెక్టర్ కు నివేదికలు అందిస్తాం.

-ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంట్రాక్టర్. -స్పందించిన అధికారులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 28:**

నంద్యాల పట్టణం డంపింగ్ యార్డ్ వ్యర్థాల డంపింగ్ పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించారు.డంపింగ్ వ్యర్థాలు ఎక్కడెక్కడ వేశారో పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా పొ ల్యూషన్ బోర్డ్ ఏ ఈ రామకృష్ణా, మత్య శాఖ ఏడీ సంధ్యా రాణి,సిబ్బంది మంగళవారం నంద్యాల పట్టణంలోని డంపింగ్ యార్డ్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఎస్పీవై రెడ్డి కళాశాల, రాణి మహారాణి థియేటర్,కుందూ పరీవాహక ప్రాంతాల్లో పర్యటించి ఫోటోలు,విడియోలు తీసుకున్నారు.గత వారం రోజులుగా డంపింగ్ యార్డ్ నుంచి వ్యర్థాలు ఈ ప్రాంతం లో వేయడంతో ప్రజలు ,విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.కుందూ సమీపంలోనే వ్యర్థాలు కుప్పలు,కుప్పలుగా వేయడంతో దుర్వాసన వెదజల్లుతుంది.కుందూ ఒడ్డున వుండడంతో వర్షం వస్తె వ్యర్థాలు కుందూ లో కలిస్తే నీరు కలుషితం అవుతుంది.వర్షాలు భారీగా పడితే కుందూ ప్రవాహం దాదాపు కడప జిల్లా వరకు నీటి పారకం వుంటుంది.నంద్యాల నుంచి కడప ప్రాంతం వరకు గ్రామీణులు, మూగ జీవాలు ఈ నీటిని తాగుతారు.గత ఏడాది ఒక ఫ్యాక్టరీ వల్ల,ఒక ప్రవేటు ఆసుపత్రి వ్యర్థాలు కలవడంతో కోవెలకుంట్ల సమీపంలో చేపలు మృతిచెందిన విషయం తెలిసిందే.ఇటీవల నాలుగురోజుల క్రితం కుందూ ప్రాంతంలో చేపలు మృతిచెందటని బెస్త సంఘం నాయకులు నంద్యాలలో మీడియా సమావేశంలో వెల్లడించారు.తాజాగా ఒక ప్రవేటు కళాశాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు దుర్వాసనకు వాంతులు, విరోచనాల తో ఇబ్బందులు పడుతున్నారని కె.ఎస్.కె.న్యూస్ కు సమాచారం అందించారు.కొద్దిరోజుల క్రితం డంపింగ్ యార్డ్ కు ప్రవేటు ఆసుపత్రులనుంచి సర్జికల్ వెస్ట్ వస్తుందని ఫోటోలు,వీడియోలను కె.ఎస్.కె.న్యూస్ వెలుగులోకి తెచ్చిన విషయం తెలిసిందే.అధికారులు ప్రజాసమస్యలు,ప్రజలు, విద్యార్థుల ఆరోగ్యాలు గాలికి వదిలేసి



కాంట్రాక్టర్ కు సపోర్ట్ చేయడంలో చీకటి ఒప్పందాలు కారణమని తెలుస్తోంది.ఇటీవల నంద్యాల పార్లమెంట్ పరిధిలోని రామతీర్థం,ఎర్రగుంట్ల గ్రామాల్లో కలుషిత నీరు త్రాగడం వల్ల దాదాపు రెండు గ్రామాల్లో 40 మందికి వాంతులు,విరోచనాలు కావడంతో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు.అధికారులు ఎప్పటికప్పుడు స్పందించి గ్రామాల్లో పర్యటించి దిద్దుబాటు చర్యలు చేపట్టారు.వర్షాలు పడకముందే జరగబోయే నష్టాన్ని గుర్తించి అధికారుల దృష్టికి తీసుకొచ్చినా చలనం కనిపించడం లేదు.ప్రజలు, విద్యార్థులు,గ్రామీణ ప్రాంత ప్రజలు,మూగ జీవాలు ఏమైనా మా కెంటి అన్న రీతిలో మున్సిపల్ అధికారులు ప్రవర్తిస్తున్నారు.పై పెచ్చు కుందూ లో డంపింగ్ యాడ్ వ్యర్థాలు కలిసిన నీటి ప్రవాహం వల్ల ఏమి కాదని లైట్ గా తీసుకుంటున్నారు.వరుస కథనాలు సోషల్ మీడియా,యూ ట్యూబ్ చానల్స్,పత్రికల్లో వస్తుండడంతో కలెక్టర్ దృష్టి సారించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు ఆయా ప్రాంతాల్లో పర్యటించి నివేదికలు కలెక్టర్ కు పంపిస్తామని పేర్కొన్నారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేయడంతో అధికారుల్లో వణుకు మొదలైందని గుస,గుస లు వినిపిస్తున్నాయి. ఒకరిద్దరు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటే తప్ప సమస్య పరిష్కారం కాదని ప్రజలు చర్చించుకుంటున్నారు.ప్రజల ప్రాణాల కంటే కాంట్రాక్టర్ కు మొదటి బిల్లు ఇచ్చేందుకు అధికారులు ఉత్సాహం కనిపిస్తున్నారు.చేసిన పనులు రికార్డు చేయడానికి గుంతకల్లు ప్రాంతానికి చెందిన ఒక కాంట్రాక్టర్ సిబ్బంది నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో మకాం వేసి ఒక అధికారి వద్ద కూర్చొని మొదటి బిల్లు తయారు చేసినట్లు తెలుస్తోంది.చీకటి ఒప్పందం చేతిలోకి రాకపోవడంతో మొదటి బిల్లు పెండింగ్ పెట్టినట్టు తెలుస్తోంది.వర్షాలు పడితే కుందూ కలుషితం కావడం ఖాయం.కుందూ పరీవాహక ప్రాంత ప్రజల ఆరోగ్యాలు దేవుడే కాపాడాలి.



# జగన్ లెక్క తప్పిందా..?

## పులివెందుల లోనే దెబ్బతగులుతోందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి మే 28:

మే 13వ తేదీన అటు ఏపీలో అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ జరిగింది. అయితే ఇక ప్రజలు ఎటువైపు నిలిచారు. ఈసారి ఎవరిని ముఖ్యమంత్రి చేయదలిచారు అన్నది ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారిపోయింది ఇదే విషయంపై అటు బెట్టింగ్ రాయుళ్ళు కూడా రెచ్చిపోతూ వాళ్లు గెలుస్తారు వీళ్ళు గెలుస్తారు అంటూ తెగ బెట్టింగులు వేసేస్తున్నారు.దీంతో ఆంధ్రలో ఎక్కడ చూసినా కూడా నెక్స్ట్ సీఎం ఎవరు అనే విషయం గురించి చర్చ జరుగుతుంది. అయితే తమ సంక్షేమ పథకాలే తమను గెలిపించబోతున్నాయని రెండోసారి అధికారాన్ని చేదికించుకోబోయేది తామే అంటూ అటు వైసిపి నేతలు బల్లగుద్ది మరి చెబుతున్నారూ.జగన్ కూడా రెండోసారి గెలుపుపై ధీమాతో ఉన్నారు. కానీ సీఎం జగన్ కు సొంత ఇలాకాలోనే భారీ షాక్ తగలబోతుంది అని కొంతమంది రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సాధారణంగానే పులివెందుల నియోజకవర్గం వైఎస్ కుటుంబానికి కంచుకోట అన్న విషయం తెలిసిందే. ఈసారి సీఎం జగన్కు భారీ మెజారిటీ వస్తుందని పార్టీ నేతలు అంచనాలు పెట్టుకోగా.. ఫ్యాన్ పార్టీ అంచనాలు తారుమరూ అయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే దీనికి కారణాలు కూడా లేకపోలేదు అని చెబుతున్నారు.2019 ఎన్నికల్లో వైసిపి అధినేత జగన్కు లక్ష ఓట్ల మెజారిటీ వస్తుందని కార్యకర్తలు ఊహించారు. కానీ 93000 ఓట్ల ఆదిక్యతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే ఇక ఇప్పుడు జగన్ సీఎం గా ఉండడంతో ఆ మెజారిటీ భారీగా పెరుగుతుందని అంచనాలు పెట్టుకోగా.. ఈసారి మెజారిటీ తగ్గబోతుందట. ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత.. బాబాయి వివేక హత్య కేసును నీరు కార్చారని చెడ్డ పేరు. ఇక నిందితుడిగా ఉన్న వైయస్ అవినాష్ రెడ్డికి మళ్ళీ ఎంపీ సీటు కేటాయించడంపై ఉన్న అసంతృప్తి.. ఇక వైయస్ కుటుంబానికి చెందిన జగన్ సొంత చెల్లి కడపఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం.. ప్రచారంలో పదేపదే వివేక హత్య కేసును జగన్ నీరుగార్చారు అనే విషయాన్ని ప్రస్తావిస్తూ ఇక షర్మిల ప్రజల్లోకి వెళ్లడంతో.. పులివెందుల ప్రజల్లో మార్పు వచ్చిందట. ఇక టిడిపి, కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన అభ్యర్థులు కూడా వైసిపి ఓట్లను చీల్చారని.. తద్వారా జగన్ విజయం సాధించిన ఊహించినంత మెజారిటీ రావడం కష్టమే అన్నది రాజకీయ విశ్లేషకులు అంచనా.


# నెక్స్ట్ వికెట్ సిఎస్ జవహర్ రెడ్డేనా..?

**(మొదటి పేజి తరువాయి)**

జవహర్ రెడ్డిపై వస్తున్న అవినీతి ఆరోపణల పట్ల సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని లేఖలో టీడీపీ పేర్కొంది. వైజాగ్‌లో అసైన్ భూములను తన కుమారుని పేరుపై రిజిస్టర్ చేయించుకున్నారని లేఖలో నిశితంగా వివరించారు తెలుగు తమ్ముళ్లు. రిజిస్ట్రేషన్ సమయంలో సీఎస్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని.. ఇంత చేసిన జవహర్ ఇప్పుడు ఈయన ఆధ్వర్యంలో కౌంటింగ్ స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్యయుతంగా జరగదని నమ్ముతున్నట్లు టీడీపీ నేతలు లేఖలో వివరించారు. సీఎస్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని సీఈసీకి రాసిన లేఖలో టీడీపీ సీనియర్ నేత కనకమేడల రవీంద్రకుమార్ వివరించారు.ఇదిలా ఉంటే.. ఎన్నికల సమయంలో ఈసీ చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. వాస్తవానికి ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిందంటే ఈసీ చెప్పినట్లు వినాల్సిందే..దేశాలు అక్షరాలా పాటించాల్సిందే. కేంద్రం సూచనలు, ఉత్తర్వులను అమలు చేయాల్సిందే. కానీ.. జవహర్ రెడ్డి తీరే వేరు. సీఎస్ అయినప్పటికీ నుంచి ఇప్పటికీ జగన్నామ స్మరణ చేస్తునే ఉన్నారు. గీత దాటి మరీ జగన్ భజన చేస్తున్న అక్రమార్కులను కాపాడినట్లు ఆరోపణలు కోకొల్లలు. మనోడు అయితే చాలు.. వైసీపీకి రాజకీయంగా పనికొస్తారని అనుకుంటే.. వాళ్లమీద ఈగ కూడా వాలనివ్వడంలేదని చాలా సందర్భాల్లో ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఆదేశాలిచ్చింది ఈసీ అయినా, కేంద్రమైనా, రాష్ట్రంలో ఉన్న వైసీపీ బాస్ ఆదేశాలే తనకు శిరోధార్యమన్నట్లు ఏకపక్షంగా వ్యవహరించారని టీడీపీ నేతలు మీడియా ముందుకొచ్చి ఎన్నిసార్లు ఆరోపించారో లెక్కలేదు. ఇక తాజాగా చూస్తే.. ఏకంగా ఎన్నికల కమిషన్‌కే టీడీపీ లేఖ రాసింది. ఇన్ని ఆరోపణలు.. ఆయన చేష్టలతో కచ్చితంగా సీఎస్‌పై వేటు పడుతుందని టీడీపీ విశ్వసిస్తోంది.. ఏం జరుగుతుందో..? ఎన్నికల కమిషన్ ఎలాంటి ఆదేశాలు ఇస్తుందో చూడాలి మరి.

# ఏపీలో వైసీపీ విజయం సాధ్యమేనా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి మే 28 : ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత ఈసారి కూడా తాము మళ్లీ అధికారం చేపడతామంటూ వైసీపీ శ్రేణులు చెప్పుకొస్తున్నాయి.దీనికి గల కారణం ఓటింగ్ శాతం ఎక్కువగా పోల్ అవ్వడం అని కొందరు అంటున్నారు. అంతేకాక ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి మహిళలు వృద్ధులు వైసీపీకి అనుకూలంగా ఓట్లు వేశారని చెబుతున్నారు. జగన్ ఐదేళ్లపాటు పాలనకి ప్రజల నుంచి మంచి మద్దతు లభించిందని చెప్పుకొస్తున్నారు.



అయితే ఈ మాటలన్నీ వైసీపీ శ్రేణుల్లో బాగా వినిపిస్తున్నప్పటికీ బాహ్య ప్రపంచాన్ని గమనించినట్లయితే ఆ వాతావరణం మొత్తం వేరేగా ఉంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ లో కీలకమైన సెక్షన్స్ అన్నీ కూడా వైసీపీకి వ్యతిరేకంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఉద్యోగులు వేసిన ఓటింగ్ శాతం కూటమికే ఎక్కువగా పడినట్లు తెలుస్తోంది. వారితో పాటు వారి యొక్క కుటుంబ సభ్యులు ఓటింగ్ కూడా కూటమికి పడినట్లుగా తెలుస్తోంది. ఈ విధంగా చూసుకున్నట్లయితే కుటుంబంలో కనీసం నలుగురు ఉన్న దాదాపు 15 లక్షల దాకా అవుతున్నారు. ఇక వీరు వారి యొక్క సన్నిహితులను స్నేహితులను కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది. అంతేకాక ఈసారి కొత్త ఓటర్లు కూడా అధికంగా ఉండడంతో వారి యొక్క ఓటు కూడా కూటమికే పడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ లో మేధావులు ,చదువుకున్నవారు ప్రైవేట్ ఉద్యోగులు,వైసీపీ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

అలాగే ఈసారి సామాజిక వర్గాల పరంగా చూసినట్లయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్న కాపు వర్గాలన్నీ కూడా మెజారిటీ ఓట్లను కూటమికే వేసినట్లుగా అంటున్నారు. ఈ క్రమంలోనే కాపు వర్గానికి చెందినవారు 50 లక్షలకు పైగా ఉన్నప్పటికీ వారిలో కనీసం 40 లక్షల కోట్లు కూటమికి పడి ఉంటాయని అంచనా వేస్తున్నారు. మరోవైపు బీసీలలో వైసీపీకి టీడీపీకి మంచి పట్టున్నప్పటికీ కూటమికి కూడా ఏడ్జ్ ఉంటుందని చెప్పుకోవచ్చు. అయితే ఈ లోటును ఎస్సీ ఎస్టీ మైనారిటీలతో భర్తీ చేసుకోవచ్చని వైసీపీ భావిస్తుంటే , వారిలో కూడా తమ వాట పెరిగిందంటూ కూటమి చెప్పుకొస్తుంది.

ఈ విధంగా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై రెండువైపులా మంచి లాజిక్ తో కూడిన వాదనలు వినిపిస్తున్నాయి. ఈ విధంగా రెండు వైపులా గెలుపు అవకాశాలకు చెబుతున్న కారణాలు అర్థవంతంగా ఉన్నాయి. పైగా ఈసారి ఆంధ్రప్రదేశ్ లో ఎక్కువ శాతం రాజకీయ వాతావరణం వైసీపీకి వ్యతిరేకంగా మారిందన్న వార్తలు వచ్చాయి. మరి ఈ ప్రతికూల వాతావరణం ఎదుర్కొని ఈసారి జగన్ ఏపీలో విక్టరీ సాధిస్తారా అంటే ఎన్నికల ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.


ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 29 మే 2024

# రాజకీయ నాయకులు ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకోవాలి

### -అభివృద్ధి, సంక్షేమంకు ఎన్టీఆర్ సమానంగా పెద్దపీట వేశారు.

### -నంద్యాల టీడీపీ ఎం పి అభ్యర్థి డా. బైరెడ్డి శబరి

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 28:
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు యుగపురుషుడని, నేటితరం రాజకీయ నాయకులు ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకోవాలని నంద్యాల టీడీపీ ఎం పి అభ్యర్థి డా. బైరెడ్డి శబరి అన్నారు.
మంగళవారం నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి డా. శబరి ఎన్నికల కార్యాలయంలో దివంగత ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ సీనియర్ నాయకులు ఎన్ఎండి ఖుద్దూస్ తదితరులతో పాటు పూలమాల వేసి డా. బైరెడ్డి శబరి ఘనంగా నివాళ్లు అర్పించి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ సినీనటుడుగా ప్రేక్షకులను ఆనందింపజేసి, రాజకీయ నాయకులుగా ఆదర్శ పాలన అందించారని ఆమె కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి



రాజకీయాలలో కొత్త ఒరవడికి సృష్టించాడని, అభాగ్యులకు కూడు, గూడు, నీడ కల్పించారని, జనతా వస్త్రాలు, రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా గృహాలు పేదలకు అందించారని, పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో సమానవాటా కల్పించి చట్టం చేసిన మహానుభావులు నందమూరి తారక రామారావు అని బైరెడ్డి శబరి కొనియాడారు.
కరువు రాయలసీమ కన్నీళ్లు తుదిసేందుకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యూలేటర్, ఎస్సార్ ఎం సి ఎస్ ఆర్ బి సి, తెలుగుగంగా తదితర సాగునీటి ప్రాజెక్టులు చేపట్టిన ఎన్టీఆర్ రాయలసీమ పక్షపతిగా నిలిచారని శబరి వివరించారు. రాజకీయాల్లో అన్ని వర్గాలకు సమాన అవకాశం కల్పించి ఎంతోమంది కొత్త తరం నేతలను అందించారని, రాయలసీమ ఉద్యమం నేత మా తండ్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కి ఎన్టీఆర్ అంటే ఎంతో అభిమానం అని, ఎన్టీఆర్ మానవతావాది అని మా నాన్న మాకు కథల రూపంలో ఎప్పుడు చెప్పేవారని గుర్తు చేశారు.
ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారికీ ఎన్టీఆర్ ప్రత్యేక గుర్తింపు తెచ్చారని శబరి కొనియాడారు.
ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు నరహరి విశ్వనాధ్ రెడ్డి, మామిడి నాగరాజు, శ్రీలక్ష్మి, మిద్దె ఉసేని, డా. రామిరెడ్డి, సీనియర్ లాయర్ ఎం నాగేశ్వరరెడ్డి, సంజీవరెడ్డి, శిల్పా జ్యోతి, గోపాల్ యాదవ్, పాణ్యం శ్రీనివాస్ యాదవ్, కొణిదెడు శంకరయ్య, ఉప్పరి అజయ్, బొల్లెద్దుల సురేష్ కుమార్, మద్దూరు గణపం పుల్లారెడ్డి తదితరులు పాల్గొని దివంగత ఎన్టీఆర్ విగ్రహంకు పూలు వేసి నివాళులు అర్పించారు.

## విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు 90 శాతం సబ్సిడీతో రైతులకు ఇవ్వాలి.

### -పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 28:
రైతులను అన్నివిధాల ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సిపిఐ (యం యల్ )లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు నంద్యాల మండల తాహసిల్దార్ కి వారి కార్యాలయంలో వినతి పత్రం అందచజెశారు. ఈ సందర్భంగా సిపిఐ (యం యల్ )లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ మాట్లాడుతూ 90% సబ్సిడీతో రైతులకు అన్ని రకాల విత్తనాలు పురుగుమందులు ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో నష్టపోయిన పంటలకు ఇంత వరుకు నష్టపరిహారం చెల్లించక పోవడం బాధాకరమైన విషయమని తక్షణం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు ఎరువులు పంపిణీ చేయడమే కాకుండా పండించిన పంటలను సైతం ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, రైతులను ఆదుకునే విధంగా పంటలు వేయడానికి కొత్త రుణాలను మంజూరు చేయాలన్నారు,రైతులను ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గురు పరుశరాముడు తదితరులు పాల్గొన్నారు.

## కోటపాడు లో నూతన ఎల్.ఈ.డీ విద్యుత్ బల్బుల ఏర్పాటు.



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ మే 28: నంద్యాల జిల్లా , శిరివెళ్ళ మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప నూతన ఎల్.ఈ.డీ విద్యుత్ బల్బులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... కోటపాడు గ్రామంలో పలు చోట్ల విద్యుత్ బల్బులు మరమ్మత్తుల కు గురి కావడంతో రాత్రి వేళల ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్నీ గమనించి తక్షణమే వాటి స్థానంలో కొత్త ఎల్.ఈ.డి విద్యుత్ బల్బులను అమర్చి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడం జరిగిందన్నారు. గ్రామంలో పరిశుభ్రత , పారిశుద్ధ్యం, పచ్చదనంపై దృష్టి పెట్టడంతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి , గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా వెంటనే తమను సంప్రదించాలని సర్పంచ్ తెలిపారు. పరిశుభ్రత , పారిశుద్ధం , పచ్చదనం తో కోటపాడు గ్రామం అభివృద్ధి పథంలో పరిగెడుతుందని, గ్రామ రూపురేఖలు మారుతున్నాయని గ్రామంలో ప్రజలకు తెలియజేశారు.

## మిడుతూరులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు మే 28:
మండల కేంద్రమైన మిడుతూరు నందు వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీమద్రామాయణం, బుధవారం మహాభారతం, గురువారం భగవద్గీతలపై జయదేవానంద స్వామిచే ధార్మిక ప్రవచనాలు, ప్రతి రోజు భజనలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భజన మండలిచే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారకులు చెంచు రామ్మోహన్ రావు, రామకృష్ణారెడ్డితో పాటు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన ముగ్గురు వ్యక్తులకు ఒక్కొక్కరికి 07 రోజులు జైలు శిక్ష.

### -నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ .

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 28:
నంద్యాల పట్టణంలోని జగన్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ దగ్గర నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ వారి సిబ్బందిచే డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ చేయచుండగా ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి ఉండి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టు పడగా సదరు వ్యక్తులను విచారించి స్వాధీనంలోనికి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేసి, గౌరవ నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్. రామభూపాల్ రెడ్డి ముందు హాజరుపరచగా సదరు గౌరవ జడ్జి గారు ముద్దాయిలకు ఒక్కొక్కరికి 07 జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

**పట్టుబడిన వ్యక్తుల వివరాలు...**

1).మంజుల ఆంజనేయులు
Age : 28మ5 స"
S/o ఇచూరి
బిల్లాలాపురం, నంద్యాల మండలం.
2).నాగలారపు సామెల్, 41 స"
S/o పరంజ్యోతి
జ్ఞానాపురం , నంద్యాల టౌన్.
3).మేడం రామకృష్ణ, 27స"
S/o నారాయణ
మోత్కూరు గ్రామం , వెలుగోడు మండలం.

## పోస్టల్ బ్యాలెట్లపై ఈసీ ఆ నిబంధనలు ఉపసంహరించుకోవాలి: పేర్ని నాని



ఆంధ్ర ప్రగతి అమరావతి మే 28 :
రిటర్నింగ్ అధికారి సంతకం ఉంటే చాలని, సీల్ (స్టాంపు) లేకపోయినా ఆ పోస్టల్ బ్యాలెట్లను ఆమోదించాలని ఏపీ సీఈవోకు కేంద్ర ఎన్నికల సంఘం నుంచి మార్గదర్శకాలు అందిన సంగతి తెలిసిందే. ఈసీ మార్గదర్శకాలను ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా జిల్లాల ఆర్వోలకు పంపించారు. అయితే, దీనిపై అధికార వైసీపీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. స్టాంపు లేకపోయినా ఆమోదించాలని ఇప్పుడు చెబుతున్నారని, దేశంలో ఎక్కడైనా ఇలా ఉందా? అని వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజమెత్తారు. ఇవాళ పేర్ని నాని నేతృత్వంలో వైసీపీ నేతలు నేడు అదనపు సీఈవోను కలిసి పోస్టల్ బ్యాలెట్ల అంశంపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. గతంలో గెజిటెడ్ అధికారి సంతకం, స్టాంపు రెండూ ఉండాలని చెప్పారు... ఇప్పుడు సంతకం చాలు, స్టాంపు లేకపోయినా ఆమోదిస్తాం అంటున్నారు... ఈసీ ఇచ్చిన ఆదేశాలతో గందరగోళం చెలరేగే అవకాశముందని పేర్ని నాని పేర్కొన్నారు. ఆయా పోస్టల్ బ్యాలెట్లపై ఏజెంట్లు అభ్యంతరం చెబితే కౌంటింగ్ హాళ్లలో ఘర్షణలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ఓటు గోప్యతకు భంగం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఈ మార్గదర్శకాలను ఈసీ వెనక్కి తీసుకోవాలని కోరుతున్నామని పేర్ని నాని తెలిపారు.

## మే 31 లోపు పాన్ కార్డును ఆధార్ తో లింక్ చేసుకోండి : ఆదాయపన్ను శాఖ




ఆంధ్ర ప్రగతి అమరావతి మే 28 :
పాన్ కార్డును ఆధార్ తో అనుసంధానం చేసుకోవాలని కేంద్రం ఎప్పటి నుంచో ప్రకటనల మీద ప్రకటనలు ఇస్తోంది. ఇప్పటికే పలుసార్లు ముగింపు గడువు పొడిగించింది. ఈ నేపథ్యంలో, పాన్ కార్డు-ఆధార్ లింక్ చేయడంపై ఆదాయపన్ను శాఖ మరోసారి స్పందించింది.
మే 31వ తేదీ లోపు పాన్ కార్డును ఆధార్ తో లింక్ చేయాలని స్పష్టం చేసింది. లేకపోతే పాన్ కార్డు నిరుపయోగంగా మారిపోతుందని హెచ్చరించింది. నిర్ణీత గడువులోగా పాన్ కార్డు-ఆధార్ అనుసంధానం చేయకపోతే భారీగా అధికరేటుతో టాక్స్ డిడక్షన్ లు ఎదుర్కొనాల్సి ఉంటుందని వివరించింది. టీడీఎస్-టీసీఎస్ చెల్లింపులు ఎగవేసినట్టుగా కొందరు పన్ను చెల్లింపుదారులకు నోటీసులు రావడానికి కారణం... వారు పాన్ కార్డును ఆధార్ తో అనుసంధానం చేసుకోకపోవడమేనని ఆదాయ పన్ను శాఖ వివరించింది. వారి పాన్ కార్డు నిరుపయోగంగా మారడంతో, రిటర్న్లు లో పేర్కొన్న పాన్ నెంబరు చెల్లుబాటు కాలేదని వెల్లడించింది. అందుకే మే 31 లోపు పాన్ కార్డును ఆధార్ తో అనుసంధానం చేసుకుని అదనపు భారం తగ్గించుకోవాలని సూచించింది.

## కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువతను కాపాడండి : సీఎస్ కు చంద్రబాబు లేఖ



### -కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాల పేరిట ఎర

### -పెద్ద సంఖ్యలో కాంబోడియా వెళ్లిన తెలుగు యువకులు

### -వారితో బలవంతంగా సైబర్ నేరాలు చేయించిన ముఠాలు

### -రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలన్న చంద్రబాబు

ఆంధ్ర ప్రగతి అమరావతి మే 28 :
కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాల పేరిట మోసపోయిన తెలుగు యువతతో కాంబోడియాలో బలవంతంగా సైబర్ నేరాలు చేయిస్తున్న వైనం ఇటీవల తీవ్ర కలకలం రేపింది. దీనిపై టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి స్పందించారు. ఈ అంశంపై ఏపీ సీఎస్ జవహర్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) అంశంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రానికి చెందిన వందలాది యువకులు కాంబోడియాలో చిక్కుకుని ఇబ్బందులుపడుతున్నారని వివరించారు. కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను కాపాడి వారిని రాష్ట్రానికి తీసుకురావాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఉపాధి అవకాశాల పేరిట వారిని ఏజెంట్లు మోసం చేశారని, ఎన్ఐఏ విచారణలో ఈ కుంభకోణం బట్టబయలైందని తెలిపారు. కానీ, బాధితులను కాంబోడియా నుంచి రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు.

# కౌంటింగ్ సమర్థవంతంగా చేపట్టేందుకు

# రాజకీయ పార్టీలు సహకరించాలి

## -రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 28:**

సార్వత్రిక ఎన్నికలు - 2024 ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, పటిష్టంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని ఆయన చాంబర్లో జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలతో కలిసి కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ నంద్యాల పట్టణ శివారు ప్రాంతంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని.... రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడ కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు. జిల్లాలో ఆరు నియోజకవర్గాలకు సంబంధించి అసెంబ్లీ, పార్లమెంటుకు విడివిడిగా కౌంటింగ్ నిర్వహిస్తామని, ప్రతి నియోజకవర్గానికి 14 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చేనెల 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లు అరగంట అనంతరం ఈవీఎంల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు వారి ఏజెంట్ల నియామకంను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉన్న సందర్భంగా ప్రాధాన్యత క్రమంలో ఎన్నికల కమిషన్ తాజా నిబంధనల మేరకు గుర్తింపు పొందిన జాతీయ పార్టీల అభ్యర్థులకు కౌంటింగ్ కేంద్రంలో అనుమతించడం జరుగు తుందని...ఈ విషయంలో రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గాల వారీగా కౌంటింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కౌంటింగ్ హాలులో ప్రతీ రౌండ్ కు ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శించేందుకు వీలుగా బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. జూన్ 4వ తేదీ కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ లు ఓపెన్ చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల ఏజెంట్లు అందరూ ఉదయం 6:30 గంటలలోపు ఓట్ల లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని ఏజెంట్లు కేటాయించిన స్థానంలోనే ఉండి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అంతటా 144వ సెక్షన్ అమలులో ఉంటుందని... ఎలాంటి హింసాత్మక సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా ప్రశాంత కౌంటింగ్ కు రాజకీయ పార్టీలు తమ పూర్తి సహకారాన్ని అందించాలన్నారు. అధికారిక పాసులు ఉన్న వ్యక్తులను మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతిస్తామని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ విషయాన్ని గుర్తెరిగి అధికమంది జనం గుమికూడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రం సమీపంలోని కేశవరెడ్డి స్కూలు, కస్తూరిబా పాఠశాలల్లోని మైదానాల్లో పార్కింగ్ కోసం ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియాలో అనవసర పోస్టులు పెట్టి జనాల్ని భయభ్రాంతులకు గురి చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ అనంతరం 72 గంటల పాటు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీ కార్యాలయాలు, పోటీ చేస్తున్న అభ్యర్థుల గృహ సముదాయాల్లో పోలీసు పికెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జూన్ 4న జరిగే కౌంటింగ్ కు పటిష్టమైన బందోబస్తు ప్రణాళికతో ఆర్మ్డ్ పోలీస్, సిఆర్పిఎఫ్ బలగాలతో పక్కాగా శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రైవేట్ లాడ్జిలు, కళ్యాణ మండపాలు, ఇతర కమ్యూనిటీ హాళ్లలో బయటి వ్యక్తులు ఎవరు ఉండకుండా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ. పద్మజ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులైన టిడిపి తరపున జి.వి. మనోహర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి తరపున గోపాల్, కాంగ్రెస్ తరపున యు.జి. జనార్ధన్, సమాజ్ వాద్ పార్టీ తరపున పాండురంగ యాదవ్, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున మహమ్మద్ అతుల ఖాన్ తదితర ఇండిపెండెంట్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నంద్యాలలో నిర్వహించిన

# ఎన్.టి.ఆర్ 101 వ జయంతి వేడుకలు







**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 28:**

నంద్యాల .. ఎన్టీఆర్ గారి 101 వ జయంతి సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం కేకు కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , మాజీ మంత్రివర్యులు ఏరాసు ప్రతాపరెడ్డి , టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి , రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , తులసి రెడ్డి , జిల్లెల్ల శ్రీరాములు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలకు కనీస అవసరాలైన మూడింటిని కూడు, గుడ్డ, నీడ లను ప్రామాణికంగా తీసుకుని మిగతావి సంస్కరణ రూపేణా అమలు చేశాడని . మొదటిది కూడు అంటే మనిషి జీవించడానికి తినే ఆహారం. దీన్ని అధికారం రాకముందే ఎన్నికల ప్రచారంలోనే చేర్చాడని . అధికారంలోకి రాగానే సబ్సిడీతో కిలో 2 రూ.ల బియ్యం పథకం ప్రవేశపెట్టి కోట్ల మందికి క్షుద్బాధను తీర్చాడని ... రెండవది గుడ్డ ఆడబిడ్డలు చిరిగిన దుస్తులు ధరించి ఉండడాన్ని జీర్ణించుకోలేని వ్యక్తి ఎన్.టి.ఆర్. మరో పక్క చేనేత కార్మికులకు జీవనోపాధి కోల్పోతున్నారనే ఆలోచనతో జనతా వస్త్రాల పథకాన్ని ప్రవేశ పెట్టి అవినీతికి తావు లేకుండా ఆప్కో సంస్థ ద్వారా జనతా వస్త్రాలను అందించాడని .... ఇక మూడవది నీడ కోస్తా ప్రాంతానికి వర్షా కాలంలో తుఫానుల తాకిడి ఎక్కువ. అన్నీ తాటాకు ఇళ్లు. మరో ప్రక్క వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు. అధికారంలోకి వచ్చిన పిమ్మట మొదటి విడతగా 1. 70 లక్షల పక్కా గృహాలను మంజూరు చేసిన పేదల పక్షపాతి ఎన్.టి.ఆర్. జీవితాంతం శ్రమించి సంతానాన్ని తగు రీతిన వృద్ధిలోకి తీసుకువచ్చిన కుటుంబ యజమాని 60 సం.లు దాటాక ఏమీ చేయలేక ఆలనా పాలనా చూసే దిక్కులేక ఇంటిపట్టునే వుండిపోవల్సి వస్తుంది. అలాంటి వృద్ధుల కోసం నెల నెలా 30 రూ.ల 'వృద్ధాప్య పింఛన్' పథకం ప్రవేశ పెట్టాడని అది నేడు 3 వేలకు చేరుకుందిని . కనీసం భోజనం అందించలేక పోవడాన్ని నిరసించి తిరుమల లో 'నిత్య అన్నదాన' పథకాన్ని ప్రవేశపెట్టాడుని దానివల్ల రోజూ లక్షల మందికి క్షుద్బాదను తీర్చే అన్నప్రసాదంగా నేటికీ అమలవుతూనే వుంది. తిరు మలలో కంప్యూటర్ రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రవేశ పెట్టాడుని . పురుషులతో పాటు మహిళలకు ఆస్థిలో సమాన హక్కు ఉండాలని భారత్ లోనే మొదటిసారి మహిళలకు ఆస్తిహక్కు చట్టం చేసి అమలు చేశాడుని తెలుగు బాల, మహిళా ప్రాంగణాలు నిర్మించి కుల - మతాలకు అతీతంగా విద్యాదానం చేశాడుని మహిళల ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్లు నిర్మించాడుని మహిళల కోసం ప్రత్యేకంగా పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని తిరుపతిలో ఏర్పాటు చేశాడుని ప్రభుత్వ ఖజానాపై భారం పడుతున్నా ప్రజారోగ్యమే ముఖ్యమని భావించి మధ్య నిషేధాన్ని అమలు చేశాడుని . ఎ.పి.ఆర్. జె.సి కింద గురుకులాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచిత విద్య అందించాడుని రైతులకు వ్యవసాయ విద్యుత్ మోటార్లకు హార్స్ పవర్ కు 50 రూ.ల చొప్పున అందించి మీటర్లు తొలగించి ఉచిత విద్యుత్తు అందించాడుని సాగునీటి రంగంలో రైతులకు అధికారం ఇవ్వాలని తలంచి సాగునీటి సంఘాలను ఏర్పరచడం వల్ల కాలువ మరమ్మతులు , నీటి పంపిణీ రైతు సంఘాల చేతిలోకి వచ్చింది. వాటికి ఎన్నికలు జరిపే విధానాన్ని ప్రవేశ పెట్టాడుని దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలు, స్వల్పకాలిక పంట రుణాలు , ఇతర రుణాలు వేరు వేరు చోట్ల అందించడంతో రైతులు పడరాని పాట్లు పడేవారు. అన్ని రుణాలు ఒకే చోట గ్రామంలో ఉండే సహకార సంఘంలో అందించే విధంగా ( సింగిల్ విండో - ఏక గవాక్ష విధానం ) చట్టం చేసి అమలు చేశాడుని భారత్ లోనే మొదటిసారి వ్యవసాయ రుణాలకు 5.5 % వడ్డీ రాయితీని అమలు చేసి రైతు పక్షపాతి అనిపించు కున్నాడుని భూమిశిస్తు రద్దుచేసి సన్న - చిన్నకారు రైతులను ఆదుకున్నాడు. ప్రతి పనికి రెవెన్యూ అధికారులను ఆశ్రయించకుండా రైతులు భూ యాజమాన్య హక్కు కలిగుండాలని పట్టాదారు పుస్తకాలను ప్రతి రైతుకు అందించాడుని పంట మార్పిడి ఉండాలని నూనె గింజల సాగును పెంచాలని, మలేషియా నుండి పామాయిల్ మొక్కలు తెప్పించి పామాయిల్ సాగును ప్రోత్సహించాడుని ట్రాక్టరుపై పన్ను రద్దుచేశాడు. రాయలసీమ రైతులకు సాగునీరు , ప్రజలకు త్రాగునీటి కోసం హంద్రా - నీవా, గాలేరు - నగరి ప్రోజెక్టులకు రూపకల్పన చేశాడుని రాయలసీమకు సాగు నీటిని అందిస్తూ, చెన్నైకు త్రాగునీరు అందించే 'తెలుగుగంగ' ప్రాజెక్టును ప్రారంభించాడుని , నెల్లూరుకు సాగునీరు , చెన్నై కు సాగునీటి కోసం 'కండలేరు' ప్రోజెక్ట్ రూపకల్పన చేశాడుని , కృష్ణా , గుంటూరు, ప్రకాశం , పశ్చిమ గోదావరి జిల్లాలకు లబ్ధి చేకూరే 'పులిచింతల' ప్రాజెక్ట్ శంఖు స్థాపన చేశాడుని , శ్రీకాకుళం జిల్లాలో 'మద్దువలస' ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభింప జేశాడుని దశాబ్దాలుగా పూర్తికాని సోమశిల ప్రాజెక్టుకు నిధులు అందించి పనులు పూర్తి చేయించాడు. తెలంగాణా , రాయలసీమల్లో బోర్లకింది సాగుకోసం ప్రత్యేకంగా రిగ్గులు కొనిపించి 14 వేల బోర్లు వేయించాడుని ని , కడప జిల్లాలో 'బ్రహ్మంసాగర్' ప్రాజెక్ట్ కు శంఖుస్థాపన చేశాడుని మహబూబ్ నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్ట్ కు నిధులు మంజూరు చేసి పనులు ఆయనే దగ్గరుండి ప్రారంభించాడుని అదే జిల్లాలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి , అదే జిల్లాలో 'నెట్టెంపాడు' ప్రోజెక్ట్ కు శంఖుస్థాపనలు చేశాడుని ప్రయాణీకుల కోసం విజయవాడ , గుంటూరు , తిరుపతి , వైజాక్ లాంటి చోట్ల పెద్ద ప్రయాణ ప్రాంగణాలు నిర్మించి గ్రామ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాడుని పరిపాలనా సౌలభ్యం కోసం బ్రిటీష్ కాలంనాటి తాలూకా వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను అమలుచేసాడు. వెనుకబడిన తరగతులకు, మహిళలకు రాజకీయ రిజర్వేషన్లను అమలు చేశాడుని దళితులకు , ఎస్.టి లకు ఉన్న రాజకీయ రిజర్వేషన్ల శాతాన్ని పెంచాడు. మైనారిటీల కోసం కార్పొరేషన్ ఏర్పరచి వారి ఆర్థిక పురోభవృద్ధికి కృషి చేశాడుని . తెలంగాణాలో రైతులను నానా ఇబ్బందులు పడుతున్నారని పాటేల్ , పట్వారీ వ్యవస్థను రద్దు చేశాడుని . కోస్తా - ఆంధ్ర ప్రాంతంలో మునసబ్ - కర్ణాల వ్యవస్థను కూడా రద్దు చేశాడు. తెలుగు గ్రామీణ క్రాంతి పథం ద్వారా పాలసేకరణ కేంద్రాలు గ్రామ గ్రామాన నిర్మించి రైతుల ఆదాయాన్ని పెంచాడుని విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టాడుని అది నేటికీ అమలవుతూనే వుంది. ప్రజారోగ్యం కోసం ప్రతి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశాడుని . పట్టణ , నగర ఆరోగ్య కేంద్రాల్లో పడకలు పెంచాడుని . తాగునీటి కోసం ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టి సురక్షిత మంచినీరు అందించాడు. అన్ని రకాల వైద్యవిద్యలను ఒకే గొడుగు కిందకు తెచ్చి ప్రత్యేక వైద్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశాడుని . కాపిటేషన్ ఫీజులను రద్దుచేసి పేదలకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చాడు. కామన్ ఎంట్రన్స్ టెస్ట్ విధానాన్ని ప్రవేశ పెట్టి ఉన్నత విద్యను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చాడుని . ఇక హైద్రాబాద్ ను కర్ఫ్యూ రహిత నగరంగా మార్చాడు. ట్యాంక్ బండ్ పై 'తెలుగు వెలుగులు' పేరిట విగ్రహాలను నెలకొల్పాడుని . హుస్సేన్ సాగర్ లో బుద్ధ విగ్రహాన్ని ప్రతిష్టింప జేశాడుని . నిమ్స్ ఆసుపత్రి అభివృద్ధి గురించి చెప్ప నవసరం లేదుని . తెలుగుభాష అభివృద్ధి కోసం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయాన్ని నిర్మించాడు. హైద్రాబాద్ కు త్రాగునీటి తరలింపు కోసం నాగార్జున సాగర్ నుండి పైప్ లైన్ నిర్మాణం చేయించాడుని . నేషనల్ ఫ్రంట్ చైర్మన్ హోదాలో 11 వేల కోట్లతో రైతురుణ మాఫీ చేయించిన రైతు పక్షపాతి శ్రీ ఎన్.టి.ఆర్ .... జగ్జీవన్ రామ్ జయంతిని సెలవు దినంగా ప్రకటింప జేశాడుని . నాకు ఢిల్లీ హైకండ్ లేదు , రాష్ట్ర ప్రజలే నాకు హైకమాండ్ అని ప్రకటించిన నిగర్వి ఎన్.టి.ఆర్. పేద ప్రజలకు న్యాయం అందాలని సంచార న్యాయ స్థానాలను ఏర్పాటు చేశాడు. తొక్కే వాడికే రిక్షా పథకాన్ని ప్రవేశ పెట్టాడుని . తన భార్య బసవ తారకం కాన్సర్ వ్యాధితో మరణించడంతో హైద్రాబాద్ లో 'బసవ తారక రామారావు మెమోరియల్ ఫౌండేషన్' నెలకొల్పాడుని . అదే బసవతారకం ఇండో - అమెరికన్ కాన్సర్ ఆసుపత్రిగా దేశంలోనే రెండవ అతిపెద్ద ఆసుపత్రిగా కొన్ని వేల మందికి స్వాంతన కల్పిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.